అయోధ్య రామయ్య అక్షింతలతో శోభాయాత్ర

శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 29 : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ అక్షింతలకు చెన్నూర్ పట్టణంలో భక్తులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. శ్రీరామ పట్టాభిషేకం చిత్రప టాన్ని, అక్షింతలతో పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కోలా టాలు, హనుమాన్, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, భజనలు, డీజే నృత్యాలతో భక్తి శ్రద్ధలతో స్వాగతం పలికారు. అయోధ్య శ్రీరామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ కమిటీ సంయోజకులు నడిపెల్లి లక్ష్మణ రావు, సహ సంయోజకులు మంచాల రాజబాబు ఆధ్వర్యంలో కొనసాగిన శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జూనియర్స్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ ఉపేందర్

శ్రీరాంపూర్, డిసెంబర్ 29 : శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో శుక్రవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జూనియర్స్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పెట్టం మల్లయ్య క్రీడాకారులను పరిచయం చేసుకొని, పోటీలను ప్రారంభించారు. జనవరి 14 నుంచి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టుకు జనవరి 2 నుంచి 10 వరకు కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి రాంచందర్, ఉపాధ్యక్షుడు రాజేంద్రపాణి, ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణారెడ్డి, పీఈటీలు సాంబమూర్తి, రాజేశ్, శ్రీనివాస్, కోశాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

వేమనపల్లి, డిసెంబర్ 29 : వేమనపల్లి మండలం నీల్వాయి, గొర్లపల్లి, దస్నాపూర్, రాజారాం గ్రామాల్లోని నర్సరీల పనులను శుక్రవారం ఏపీవో సత్య ప్రసాద్, చెన్నూర్ క్లస్టర్ సీఎల్ఆర్సీ సురేశ్ పరిశీలించారు. మొక్కల పెంపకం పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని తెలిపారు. నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మధూకర్, సాంకేతిక సహాయకుడు లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు సాయి, యూసుఫ్, పోశం, క్షేత్ర సహాయకులు రాజలింగు, వెంకగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 29 : ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ఉత్తుర్ణులైన విద్యార్థుల నుంచి పాలిటెక్నిక్ సెకండియర్‌లో ప్రవేశానికి (బ్రిడ్జి కోర్సు సెషన్ 2024–25) దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం చందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఐటీ(ఎన్‌సీవీటీ)లో రెండేండ్ల కాల పరిమితి గల కోర్సుల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ సెకండియర్‌లో అడ్మిషన్ పొందేందుకు ఆసక్తి గల అర్హులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తు చేసుకోవాలని, మెరిట్ ప్రాతిపదికన ఎంపిక ఉంటుందని వివరించారు.

మాల మహానాడు కోటపల్లి మండల కమిటీ

కోటపల్లి, డిసెంబర్ 29 : మాల మహానాడు కోటపల్లి మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దండు శంకర్, ప్రధాన కార్యదర్శిగా పాలపుల ప్రేమ్ కుమార్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కుంబాల రాజేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దమ్మ నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధూకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి మల్లన్న, ప్రధాన కార్యదర్శి మండల రవికుమార్, కార్యదర్శి తోకల రమేశ్, చెన్నూర్ మండలాధ్యక్షుడు సుద్దాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు దాసరి సారయ్య, నాయకులు గాజుల ప్రశాంత్, జూపాక రాజేశ్, కటుకూరి రాజన్న, పెరిక రమేశ్, దండు రఘు, ప్రసాద్, కట్కూరి రామకృష్ణ, తొగరు రాహుల్, కట్కూరి హరికృష్ణ, గద్దల సుధీర్, బోగె ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

రామకృష్ణాపూర్, డిసెంబర్ 29 : క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన ఈర్ల బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే సుమన్‌కు సమాచారం అందించారు. స్పందించిన బాల్క సుమన్.. ఈర్ల బక్కయ్య దశదిన కర్మ కార్యక్రమానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పనాస రాజు, రాజశేఖర్, మేరుగు సతీశ్, బండ్ల శ్రీనివాస్, కంది క్రాంతికుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదానం

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 29 : పట్టణంలోని ప్రవీణ్స్ హాస్పిటల్ 2వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ కుమార్ (ఎంఎస్ ఆర్థో), హాస్పిటల్ సిబ్బంది యూ రాజేశ్, సందీప్, రాకేశ్, విష్ణు, సాయి, సుదర్శన్, సౌమ్య, సిబ్బంది తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు తగ్గిపోతున్నాయన్నారు.

పీఎఫ్ ఖాతాల్లో డబ్బు జమచేయాలి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 29 : మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ఈపీఎఫ్ డబ్బులను పీఎఫ్ ఖాతాల్లో జమ చేయాలని నస్పూర్ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొయ్యల వెంకటి డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడేండ్లుగా అవుట్ సోర్సింగ్ కార్మికుల జీతాల నుంచి రూ.1900 పీఎఫ్ కటింగ్ చేస్తున్నారన్నారు. అయినా కటింగ్ చేసిన డబ్బు పీఎఫ్ ఖాతాల్లో జమ చేయడం లేదని పేర్కొన్నారు. నాయకులు మద్దెర్ల సతీశ్, మాడ్గుల రాజం, జాబ్రి హబీబ్, గొడిసెల శంకర్, జ్యోతి, కలగూర రజిత, గడ్డం రాజేశ్వరి, మల్లయ్య, తుంగపల్లి రమేశ్, కొయ్యల గణేశ్, సాగర్, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఉద్యోగోన్నతి

జైపూర్, డిసెంబర్ 29 : జైపూర్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ ఎజాజ్‌కు ఏఎస్ ఐగా ఉద్యోగోన్నతి లభించింది. 1990వ బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఇప్పటి వరకు కానిస్టేబుల్‌గా, హెడ్ కానిస్టేబుల్‌గా 34 ఏండ్ల సర్వీసు పూర్తయిన సందర్భంగా రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు ఏఎఎస్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు జైపూర్ ఏసీపీ మోహన్ ఎజాజ్‌కు స్టార్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రమేశ్‌బాబు, ఎస్ఐలు ఉపేందర్‌రావు, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

మందమర్రి శాఖ, పాత బస్టాండ్, యాపల్ రోడ్, మందమర్రి, ఫోన్: 08736-253588

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

దిగువ తెలుపబడిన ఋణగ్రహీతలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందమర్రి శాఖ నందు బంగారు ఆభరణాల తాకట్టుపై ఋణము తీసుకొని నిర్ణీత గడువు నందు చెల్లించనందున అట్టి ఆభరణములను తేది: 06-01-2024 శనివారం రోజున మ|| 3-00 గం||లకు బహిరంగ వేలం వేసి అట్టి సొమ్మును వారి బకాయిలకు జమ చేసుకొనుటకు నిర్ణయించడమైనది.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు	గ్రాస్ తూకం గ్రా||లలో	నికర తూకం గ్రా||లలో
151630100052383	మంథెన ప్రసన్న, ఇ.నెం. 47-190, దీపక్‌నగర్, మందమర్రి-504231	17.00 Grams	13.90 Grams

పాల్గొనువారి యొక్క నియమ నిబంధనలు:

1) వేలం అమ్మకం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందమర్రి శాఖ ఆవరణలో జరుపబడును.
2) ఏ కారణము చేతనైనా వేలం నిలిపివేయుటకు గాని వాయిదా వేయుటకు గాని బ్యాంకు వారికి సర్వాధికారము కలదు.
3) అమ్మకం అత్యధిక బిడ్డరు పేరిట నిర్ధారించబడును. బిడ్డర్ బిడ్ వేసిన మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలెను.
4) వేలంలో పాల్గొను వారు తేది: 06-01-2024 శనివారం బ్రాంచిలో 10,000 రూ|| ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనగలరు.
5) వేలము బంగారు నగలు 'ఏలా ఉన్నవి అలా' అనే షరతుపై నిర్ణయించబడును.
6) వేలము పాటలో పాల్గొనువారు ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఓటరు ఐడి, ఆధార్, రేషన్ కార్డు) కలిగి ఉండవలెను.

గమనిక: ఖాతాదారు బ్యాంకుకు బకాయి పడిన మొత్తాన్ని ఇతర ఖర్చులతో సహా వేలం తేదికి ముందుగా చెల్లించి వారి ఆభరణములను పొందవచ్చును.

సం/- **బ్రాంచి మేనేజర్,**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందమర్రి శాఖ.

తేది: 29-12-2023

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

జన్నారం : మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

హాజీపూర్ : రాపల్లిలో దరఖాస్తు చేసుకునేందుకు బారులు తీరిన మహిళలు

మంచిర్యాల టౌన్/హాజీపూర్/దండేపల్లి/చెన్నూర్/చెన్నూర్ రూరల్/కోటపల్లి/కాసిపేట/తాండూర్/వేమనపల్లి/బెల్లంపల్లి రూరల్/కన్నెపల్లి/జైపూర్ : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జిల్లాలో కొనసాగుతున్నది. ఆయా గ్రామ పంచాయతీల్లో శుక్రవారం దరఖాస్తులుదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అర్జీలు సమర్పిస్తున్నారు. 100 మంది దరఖాస్తుదారుల చొప్పున ఒక్కో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. కాగా, దరఖాస్తులను నింపే విషయంలో అధికారులు అవగాహన కల్పించారు. కొన్ని చోట్ల అధికారులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులుపడ్డారు. మంచిర్యాల పట్టణంలోని 36 వార్డుల్లో నియమించిన వార్డు ఆఫీసర్లు సంబంధిత వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పలువురు దరఖాస్తు ఫారాలను ఇండ్లలోకి తీసుకెళ్లారు. వివరాలు నింపి ఇస్తామని చెబుతున్నారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్, రాపల్లి, కర్నమామిడి, పడ్తన్‌పల్లి గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ సతీశ్ కుమార్, ఎంపీడీవో అబ్దుల్ హై, ఏపీవో మల్లయ్య, ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారిణి మార్గం రజిత, డిప్యూటీ తహసీల్దార్ హరిత, విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ కామేశ్వర్ రెడ్డి, ఆర్ఐలు మంగ, ప్రభు, ఎస్ఐ వెంకన్నగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీ, కార్యదర్శులు, మండల నాయకులు రఫీక్, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. దండేపల్లి మండలం చింతపెల్లి, మాకులపేట, చెల్కగూడ, లింగాపూర్ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి, ఎంపీడీవో మల్లేశ్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐలు చంద్రమౌళి, భూమన్న, ఎంపీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు దేవేంద్ర, సుగుణ, అత్తె రాజవ్వ, జాడి తిరుపతి, వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. చెన్నూర్ పట్టణంలోని 18 వార్డుల్లో ఒక్కో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపాల్ కమిషనర్ గంగాధర్ పరిశీలించారు.

తాండూర్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన ప్రజలు

చెన్నూర్ మండలం సంకారం, బుద్దారం, చాకెపల్లి, సోమన్‌పల్లి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఏపీవో గంగా భవాణి, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ఏఈవోలు సాగర్, రాజశేఖర్, వనదేవి, దివ్య, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కోటపల్లి మండలం పంగిడిసోమారం, షట్‌పల్లి గ్రామాల్లో ఎంపీడీవో కే భాస్కర్, ఎంపీవో అక్తర్ మోహియోద్దీన్, జనగామ, ఆలుగామ గ్రామాల్లో తహసీల్దార్ మహేంద్రనాథ్, డీటీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సిద్ధం తులసి, ముల్కల్ల ఉమ, గట్టు లక్ష్మణ్ గౌడ్, కుమ్మరి సంతోష్, ఎంపీటీసీలు పుప్పిరెడ్డి మొండక్క, మారిశెట్టి తిరుపతి, ఏవో మహేందర్, ఏపీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేశ్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు. కాగా, పంగిడిసోమారం, జనగామ గ్రామాల్లో ఉదయం 8 గంటలకే రావాల్సిన అధికారులు ప్రశాంతంగా.. నిదానంగా.. 9 గంటల తర్వాత రావడం విమర్శలకు తావిస్తున్నది. కార్యదర్శులే అధికారులు వచ్చేదాకా దరఖాస్తులు స్వీకరించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి, కోమటిచేను, కాసిపేట, బుగ్గగూడెం పంచాయతీల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ గంగారాం, ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ బోజన్న, సర్పంచ్‌లు ఆడె బాదు, రాంటెంకి శ్రీనివాస్, దరావత్ దేవి, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, ఎంపీవో నాగరాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, పుర్ర కుమార స్వామి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గోలేటి స్వామి, హెచ్ఎంలు రాథోడ్ రమేశ్, సుధాకర్ నాయక్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తాండూర్ మండలం అచ్చలాపూర్, తాండూర్ గ్రామాలోల ప్రజలు దరఖాస్తులను సమర్పించారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉంటే సరిపోతుందని తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, వైస్ ఎంపీపీ దగాం నారాయణ, తాండూర్, అచ్చలాపూర్ సర్పంచులు పూదరి నవీన్‌కుమార్, దాగాం శంకరమ్మ, ఎంపీటీసీ సిరంగి శంకర్, పెర్క రజిత, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. వేమనపల్లి మండలం జిల్లెడ, ముల్కలపేట గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో లక్ష్మయ్య దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోవింద్, వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, సర్పంచులు కొండాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ, కార్యదర్శి హరినాథ్ అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. బెల్లంపల్లి మండలంలోని బూదాకుర్ధు, మాలగురిజాల, లింగాపూర్, లంబాడితండా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, ఎంపీడీవో డీ రాజేందర్, తహసీలాదర్ సుధాకర్, జడ్పీ వైస్ చైర్మన్ టీ సత్యనారాయణ, అధికారులు ఎస్ లింగయ్య, వీ శ్రీనివాస్, పీ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచులు కృష్ణమూర్తి, అశోక్‌కుమార్, వెంకటేశ్, రాయమల్లు, బీఆర్ఎస్ నాయకులు వీ సురేశ్, నాయకులు నాథరి స్వామి తదితరులు పాల్గొన్నారు. కన్నెపల్లి మండలం గొల్లగట్టు, పోలంపల్లి, నాయకునిపేట గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. గొల్లగట్టులో 113, పోలంపల్లిలో 57, నాయకునిపేటలో 177 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, ఎంపీడీవో రాధాకిషన్ తెలిపారు. జైపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో జడ్పీటీసీ మేడి సునీత, ఎంపీపీ గోదారి రమాదేవి, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ రమేశ్, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ అందిస్తాం : ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు

జన్నారం, డిసెంబర్ 29 : మండల కేంద్రంలోని పొనకల్ పంచాయతీలో ప్రజాపాలన గ్రామ సభకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. అర్హులందరికీ 6 గ్యారంటీలను అందిస్తామని అన్నారు. అనంతరం పొనకల్ సర్పంచ్ జక్కు భూమేశ్ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీపీ మాదాడి సరోజన, సయ్యద్ ఇసాక్, మిక్కినేని రాజశేఖర్, ముజఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, మచ్చ శంకరయ్య, ఫసిఉల్లా, బీ రాజన్న, హెమంత్‌చారి అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పొనకల్, తిమ్మాపూర్, ఇందన్‌పెల్లి, మురిమడుగు గ్రామల్లో తహసీల్దార్, ఎంపీడీవో అరుణా రాణి ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీవో సిగిడి రమేశ్, రామ్మోహన్, బానుచందర్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 65,779 దరఖాస్తులు

నస్పూర్, డిసెంబర్ 29 : జిల్లా వ్యాప్తంగా 65,779 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 మండలాల్లో 33,180, 7 మున్సిపాలిటీల్లో 41,717 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

సీవోఈ విద్యార్థులకు ఐకార్‌లో చోటు

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 29 : బెల్లంపల్లి సీవోఈ విద్యార్థులు రాంటెంకి శ్రీనివాస్(1277 ర్యాంక్), వాగ్మారే నితిన్ (1816 ర్యాంక్) అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐకార్)లో అండర్ గ్రాడ్యుయేట్ సీట్లు సాధించారని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరానికి గాను నిర్వహించిన కామన్ యూనివర్సిటీ టెస్ట్‌లో ప్రతిభ చూపిన శ్రీనివాస్.. రాణి లక్ష్మీబాయి సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ (హానర్స్, నేచురల్ ఫామింగ్ కోర్సు), నితిన్ ఇంపాల్‌లోని మణిపూర్ సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ (హానర్స్, నేషనల్ ఫామింగ్) కోర్సుల్లో అడ్మిషన్ సాధించారు. వీరిని సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రటరీ కుంభంపాటి శారద, హయ్యర్ ఎడ్యుకేషనల్ సెల్ కోఆర్డినేటర్ ఆవునూరి రవి, అధ్యాపకులు మిట్ట రమేశ్, నాగిని శ్రీరామవర్మ, చందా లక్ష్మీనారాయణ, అకినేపల్లి రాజేశ్, కట్ల రవీందర్, అనిముల అనిరుధ్, సమేందర్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఐనాల సైదులు

ఏఐఎఫ్ సెట్‌లో విద్యార్థుల సత్తా..

జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్మాత్మకంగా జరిగే ఏఐఎఫ్ సెట్–2024 (ఆల్ ఇండియా ఫోరెన్సిక్ సైన్స్ ఎంట్రన్స్ టెస్ట్)లో బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల 20 మంది విద్యార్థులు సత్తా చాటి, కౌన్సెలింగ్‌కు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో జాడి రోహన్‌రాజ్ (67 మార్కులు) టాప్‌లో నిలిచినట్లు పేర్కొన్నారు. 2024–25 విద్యాసంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేషన్ అడ్మిషన్ కోసం జాతీయస్థాయిలో ఈ నెల 23న ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చూపినట్లు తెలిపారు. వారిలో జాడి రోహన్‌రాజ్, యరెకర్ ప్రదీప్, పుట్టల శివ, బొర్కుట్ శ్రావణ్, కొండగొర్ల రిషి, కోట అభిరాం, దుర్గం శ్రీరాం, కామెర విష్ణుచైతన్య, దుగుట అంజి, ముప్పిడి శ్రీకర్, గోగర్ల జశ్వంత్, ఆడె నవనీత్, బండారి శివమూర్తి, ఆకుతోట శివసాయి, బెద్దల రాకేశ్, ఎల్లాకుల సంజయ్‌కృష్ణ, తీగల అశ్రీత్, రావుల అభిరాం, ఎనుగుల వివేక్ ఉన్నట్లు తెలిపారు.

దేవునిగూడలోని డ్రాగన్‌ఫ్రూట్స్ తోటలో విద్యార్థులు

ఒకేషనల్ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

జన్నారం, డిసెంబర్ 29 : మండలంలోని కిషాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రపర్యటనలో భాగంగా శుక్రవారం దేవునిగూడంలోని డ్రాగన్ ఫ్రూట్స్ తోట, వరి పంటల సాగుపై ఒకేషనల్ ఉపాధ్యాయుడు అశోక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వారితో పనులు చేయించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం రఘుపతిరెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్, కాంతయ్య, చంద్రకళ, చైర్మన్ మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి పోస్టుకార్డులు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 29 : బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రధాని మోదీకి పోస్టు కార్డులు పంపారు. శుక్రవారం సీసీసీ నస్పూర్‌లోని పోస్టాఫీస్ కార్యాలయం వద్ద నాయకులు కార్డులను పోస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల సామాజిక రక్షణ భద్రతపై బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, రోస్టర్ విధానం అమలు ద్వారా బ్యాక్‌లాగ్ పోస్టులు అందించాలని, రెండు లక్షల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని, న్యాయ వ్యవస్థలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడంకి మహేష్, రాసమల్ల కుమార్, చంద్రమౌళి, వేముల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతా సమావేశంలో టీఎన్జీవో నాయకులు

ర్యాలీలో పాల్గొన్న టీఎన్జీవో నాయకులు

హాజీపూర్, డిసెంబర్ 29 : అఖిల భారతీయ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు, ఆధాయపన్ను పరిమితి పెంపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ గురువారం నుంచి మూడ్రోజుల పాటు కోల్‌కతాలోని సమీర్ బట్టాచార్య మంచ్‌లో నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్ర టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీష్ నాయకత్వంలో నాయకులు పాల్గొన్నారు. ఉద్యోగులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి, అటవీ శాఖ ఫోరం అధ్యక్షుడు పొన్న మల్లయ్య, మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు కందుకూరి సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించాలి


స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఏసీపీ మోహన్

జైపూర్, డిసెంబర్ 29 : పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని జైపూర్ ఏసీపీ మోహన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జైపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన ఏసీపీకి సిబ్బంది ఘనస్వాగతం పలికారు. పోలీస్‌స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ, రికార్డులను తనిఖీ చేశారు. కేసుల విషయంపై ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలు, పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాల్లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రమేశ్‌బాబు, ఎస్ఐలు ఉపేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కార్మికుడి మృతి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 29 : శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో పనిచేస్తున్న సింగరేణి కార్మికుడు బిరుదుల శేఖర్(57) గుండెపోటుతో మృతిచెందాడు. మందమర్రిలో నివాసముండే శేఖర్, గురువారం రెండో బదిలీ విధులకు హాజరయ్యాడు. రాత్రి 10:30 గంటల ప్రాంతంలో ఛాతిలో నొప్పి వస్తున్నదని చెప్పడంతో తోటి కార్మికులు అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందాడని వైద్యులు చెప్పారు. విషయం తెలుసుకున్న సీహెచ్‌పీ డీజీఎం డీవీ రావు, ఆర్కే–5గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బాజీసైదా శుక్రవారం మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శేఖర్‌కు భార్య, ఇద్దరు బిడ్డలు, కొడుకు ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ

దండేపల్లి, డిసెంబర్ 29 : దండేపల్లి మండలం నంబాలలో శ్రీ శివసాయి గణేశ్ సేవా సమితి లక్షెట్టిపేట–నంబాల ఆధ్వర్యంలో శుక్రవారం 30 నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బెడద సురేశ్, సర్పంచ్ గోపతి పుష్పలత, శ్రీ శివసాయి గణేశ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీరాంమూర్తి, పెట్టెం తిరుపతి, సుమతమ్మ, ప్రసన్నమ్మ, వెంకటమల్లు, రాజమల్లు, స్వామి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, డిసెంబర్ 29 : దండేపల్లి మండలం పాతమామిడిపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద రాపల్లి అమృత కుటుంబానికి జై జవాన్–జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అడ్మిన్ గడ్డం రామ్‌చందర్, సర్పంచ్ శ్రీనివాస్, గుర్రాల రమేశ్, కుషాల్, భీరయ్య, సత్తయ్య, శంకర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు

చెన్నూర్, డిసెంబర్ 29 : ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను ఎవరైనా ప్రజలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపాల్ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దరఖాస్తు ఫారాలను పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. కేంద్రాల వద్ద ఫారాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

లక్షెట్టిపేట, డిసెంబర్ 29 : ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు బండ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ విజిత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులు సత్ప్రవర్తన, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

జనవరి 2న క్రికెట్ టోర్నీ

లక్షెట్టిపేట, డిసెంబర్ 29 : పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో జనవరి 2 నుంచి నాన్‌వెస్ట్ కన్సల్టెంట్ ఆధ్వర్యంలో సీసీఎన్–2 క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మహంకాళి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేత జట్టుకు మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు ప్రోత్సాహం ఉంటుందని పేర్కొన్నారు. 63039 56448, 79815 33389 నంబర్లకు ఫోన్ చేసి జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

హాజీపూర్, డిసెంబర్ 29 : మండలంలోని దొనబండ గ్రామానికి చెందిన మహెమూదా, రేష్మపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు హాజీపూర్ ఎస్ఐ నరేశ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. తాళ్లపల్లి భవానీ ప్రేమించి మోసపోగా, అదే గ్రామానికి చెందిన సమీర్ ఇంటి ఎదుట 27వ తేదీ నుంచి మౌనపోరాటం చేస్తున్నది. అదే రోజు సమీర్ తల్లి మహెమూదా, సోదరి రేష్మ భవానీ తల్లి పుష్పలత ఇంటికి వెళ్లి గొడవ చేశారు. భౌతిక దాడికి దిగి, కులం పేరుతో దూషించారు. గొడవను అడ్డుకునేందుకు వెళ్లిన పుష్పలత భర్తపై, లింగపల్లి మల్లేశ్, బిరుదుల లక్ష్మి, తోటపల్లి పోశమ్మను దుర్భాషలాడారు. బాధితుల ఫిర్యాదు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

న్యాయం చేయండి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 29 : ఎన్నో ఏండ్ల క్రితం ప్రభుత్వ అసైన్డ్ చేసిన భూముల్లో ఇండ్లు కట్టుకుంటే అధికారులు కూల్చివేయడం సరికాదని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని దళిత కుటుంబాలు కోరుతున్నాయి. నస్పూర్‌లోని సర్వేనెంబర్ 42లోని షెడ్డుతోపాటు ప్రహరీని శుక్రవారం తెల్లవారుజామున అధికారులు కూల్చివేశారు. అక్కడి కుటుంబాలు అడ్డుకున్నాయి. దీంతో దళిత కుటుంబాలు, అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. బాధిత కుటుంబాలు మాట్లాడుతూ.. 1954లో అప్పటి ప్రభుత్వం తమకు అసైన్డ్ చేసిందన్నారు. తాము కాస్తులోనే ఉన్నామని, సాగుకు యోగ్యంకాని భూముల్లో ఇండ్లు కట్టుకునేందుకు ప్రయత్నిస్తే అధికారులు అడ్డుకున్నారని, ఈ విషయంలో 2001లో కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. అప్పటి నుంచి కేసు నడుస్తున్నదని, ఇండ్లు కట్టుకొని ఉంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో రక్షణగా ఏర్పాటు చేసుకున్న గోడ, షెడ్డును రాత్రి అధికారులు వచ్చి కూల్చివేయడం అన్యాయమన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూమిలో కట్టడాలను కూల్చివేయడం సరికాదన్నారు. తమకు మున్సిపాలిటీ నుంచి ఇంటి పర్మిషన్లు ఉన్నాయని, పట్టా పేపర్లు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్మిళ్ల నంబయ్య, లింగయ్య, భీమయ్య, రంజిత్, భరత్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విచారణ

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 26 : కోటపెల్లి రేంజ్ పరిధిలోని యెంచపల్లి బీట్ అధికారిణి జీ లత అధికారుల వేదింపులు భరించలేక గత నెల 29న ఆత్మహత్యాయత్నం చేసుకున్నది. ఈ విషయంపై న్యాయం చేయాలని జీ లత ఈ నెల 18న ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. కాగా, శనివారం విచారణకు ఆదేశాలు జారీ చేశారు. కమిటీ చైర్‌పర్సన్‌గా ఫ్లయింగ్ స్క్వాడ్ రేంజ్ అధికారిణి రమాదేవిని నియమించారు.

హెచ్ఎల్ఏ పరీక్షలు

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 29 : మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ ఆధ్వర్యంలో సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ బెంగళూర్ సహకారంతో శుక్రవారం తలసేమియా, సికిల్‌సెల్, సికిల్ తాల్ బాధితుల బోన్ మ్యారోట్రాన్స్ ప్లాంటేషన్ కోసం బాధితులు, వారి కుటుంబ సభ్యులకు హెచ్ఎల్ఏ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ హరీశ్ చంద్రారెడ్డి, సంకల్ప్ ఫౌండేషన్ సీఈవో రాకేశ్, ప్రాజెక్టు మేనేజర్ అభిజిత్ మాట్లాడారు. రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, ఎడ్ల కిషన్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, బ్లడ్‌బ్యాంక్ సూపర్‌వైజర్ కందుల మాధవి, పీఆర్వో రాజేశ్, స్టాఫ్ నర్స్ సంధ్య, మల్లేశ్వరి, మణికంఠ పాల్గొన్నారు.